Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్రైబ్

సంపుటి : 26 | సంచిక : 215 | హైదరాబాద్ | బుధవారం 24 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ప్రజా భాగస్వామ్యంతోనే ప్రగతి

### 135వ 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ వ్యాఖ్య

న్యూఢిల్లీ: దేశ భద్రత, స్వావలంబన దిశగా భారత్ సరికొత్త మైలురాళ్లను చేరుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సముద్రాల నుంచి గగనతలం దాకా మన దేశం మరింత సురక్షితంగా, స్వయం సమృద్ధిగా మారుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం 'మన్ కీ బాత్' 135వ ఎపిసోడ్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. రక్షణ రంగంలో విజయాలు, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు, పర్యావరణ పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన తదితర అంశాలను ప్రస్తావించారు. ప్రధానమంత్రి ఏం చెప్పారంటే..

"కోల్‌కతాలో జరిగిన నావికాదళ కార్యక్రమంలో ఐఎన్ఎస్ దుణగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్ యుద్ధనౌకలు

- మిగతా 2వ పేజీలో




## మళ్లీ దాడులు షురూ

### బహ్రెయిన్, కువైట్‌లపై ఇరాన్ డ్రోన్, క్షిపణుల వర్షం

దుబాయ్: పశ్చిమాసియాలో శాశ్వత శాంతి ఒప్పందం కోసం ఓవైపు మధ్యవర్తిత్వం కొనసాగుతుండగా మరోవైపు అమెరికా, ఇరాన్‌లు దాడుల పర్వాన్ని నెమ్మదిగా మొదలెడుతున్నాయి. సరకు రవాణా నౌకపై ఇరాన్ దాడిచేసినందుకు ప్రతిగా ఇరాన్‌పై దాడులు చేశామని ప్రకటించిన అమెరికాకు దీటుగా బదులిస్తామంటూ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ) ఆదివారం అమెరికా మిత్రదేశాలైన బహ్రెయిన్, కువైట్‌లపై క్షిపణుల వర్షం కురిపించింది. డ్రోన్లతో తెగబడింది. ఇకనైనా అమెరికా దాడులు ఆపకపోతే శాశ్వత శాంతి ఒప్పందం చర్చలకు చరమగీతం పాడతామని ఇరాన్ హెచ్చరించింది. హోర్ముజ్‌పై ఇరాన్ ఆధిపత్యాన్ని గండికొట్టేలా ఒమన్ తీరం వెంట ఇరువైపులా రాకపోకలకు వీలుగా కొత్త జలసంధి మార్గాన్ని విస్తృతపరచాలని అమెరికా భావిస్తున్న వేళ ఈ పరస్పర

- మిగతా 2వ పేజీలో



## మేం సిద్ధం..


# మీరు సిద్ధమా?

### ప్రజలకు ఎవరేం చేశారో తేల్చుకుందాం

- బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
- అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహిద్దాం
- మా పాలన, బీఆర్ఎస్, దేశంలో బీజేపీ పాలనపై చర్చిద్దాం
- మేం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ప్రజలు నమ్మరు..
- 2034 వరకు అధికారంలో ఉంటాం..
- అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం
- ప్రజలు తమకు అండగా నిలవాలన్న సీఎం

నల్లగొండ: రాష్ట్రంలో రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, దేశంలో 12 ఏళ్ల బీజేపీ పాలన, మేనిఫెస్టోలపై చర్చించేందుకు తాము సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ ఉద్యమం, ఆత్మ బలిదానాలపై కూడా చర్చిద్దామని, ప్రజలకు ఎవరేం చేశారో తేల్చుకుందామని అన్నారు. 'మీరు స్పీకర్‌కు లేఖ రాయండి.. అసెంబ్లీ, మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహిద్దాం. ఎన్ని రోజులైనా చర్చిద్దాం.. ఇందుకు మీరు సిద్ధమా..' అని సవాల్ విసిరారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.13 వేల కోట్లతో నిర్మించనున్న హ్యామ్ రోడ్లకు నల్లగొండ జిల్లా కనగల్ మండల కేంద్రంలో ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అక్కడి

- మిగతా 2వ పేజీలో



## హిందూ మహాసముద్రం అవకాశాల సంద్రం

- భారత్, సీషెల్స్‌ల ఉమ్మడి ఇల్లు ఈ సముద్రమే
- ద్వైపాక్షిక సంబంధాలకు సముద్ర భద్రతే కేంద్రం
- ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్య
- సీషెల్స్ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీతో చర్చలు

విక్టోరియా: భాగస్వామ్యం అనేది దేశ పరిమాణంపై కాకుండా పరస్పర గౌరవం, విశ్వాసంపై ఆధారపడి ఉండాలని భారత ప్రధాని మోదీ తేల్చిచెప్పారు. ఆర్థిక

- మిగతా 2వ పేజీలో



## రేవంత్‌కు పాతకేసుల భయం

- అందుకే మోదీకి దామగుండం భూముల అప్పగింత
- కాంగ్రెస్, బీజేపీ కలిసే వికారాబాద్ అడవులకు ఉరి
- ఈ దుర్యోధనుడి పనులు ధృతరాష్ట్రుడిలా స్పీకర్‌కు కనిపిస్తలేవా?
- కేసీఆర్ పాలనపై సీఎం, స్పీకర్ దుష్ప్రచారం
- వికారాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వికారాబాద్, జూన్ 28: సీఎం రేవంత్‌రెడ్డిని పాతకేసుల భయం వెంటాడుతోందని, అందుకే ప్రధాని మోదీకి దామగుండం భూములను అప్పగించారని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నాడు నేవీ రాడార్ ఏర్పాటుకు కేసీఆర్ ససేమిరా అన్నారని, కానీ కాంగ్రెస్, బీజేపీ కలిసే వికారాబాద్ అడవులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉరేశాయని విమర్శించారు. మూసీ పుట్టిన చోటు ను మరిచి.. మూసీ ప్రక్షాళనా? అని, ఇది ముమ్మాటికీ కమీషన్ల కోసమేనని చెప్పారు. రేవంత్‌రెడ్డి దుర్యోధనుడిలాంటి ఈ పనులు.. ధృతరాష్ట్రుడి లాంటి స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు కనిపిస్తలేవా?

- మిగతా 2వ పేజీలో

# జీరాంజీపై జులై 2న తుది నిర్ణయం

### ప్రత్యేక చట్టం, ఇతర ప్రత్యామ్నాయాల పరిశీలన

### ఉపసంఘం సమావేశంలో మంత్రుల వెల్లడి.. సమావేశంలో మంత్రులు ఉత్తమ్, సీతక్క

హైదరాబాద్: తెలంగాణలో జీరాంజీ పథకం అమలు చేయాలా, వద్దా? అనే అంశంపై జులై 2న జరిగే మంత్రిమండలి సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్‌లు తెలిపారు. కేంద్ర పథకంపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాసంఘాల వ్యతిరేకత దృష్ట్యా అవసరమైతే రాష్ట్ర చట్టం తీసుకురావడం, సుప్రీంకోర్టును ఆశ్రయించడం, ఇతర రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ చేపట్టడం వంటి ప్రత్యామ్నాయాలు పరిశీలిస్తామని వెల్లడించారు. జీరాంజీపై శనివారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. ఉత్తమ్, సీతక్క హాజరు కాగా.. తుమ్మల, వివేక్‌లు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. తొలుత వివిధ కార్మిక, పౌర, ప్రజా సంఘాల ప్రతినిధులతో, అనంతరం అధికారులతో సమావేశమై చర్చించారు. వీబీజీ రాంజీ చట్టాన్ని అమలు చేయకపోతే, కేంద్రం ఉపాధిహామీ పథకానికి సంబంధించిన నిధులను నిలిపివేసే అవకాశం ఉందని అధికారులు వివరించారు. దీంతో రాజ్యాంగ, న్యాయపరమైన అన్ని కోణాలను పరిశీలించి



ముందుకు వెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ.. "వీబీజీ రాంజీ చట్టాన్ని న్యాయ, రాజ్యాంగపరంగా వ్యతిరేకించాలని తీర్మానించాం. సోమవారం ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో జరిగే సమావేశంలో తెలంగాణ అభ్యంతరాలు, సూచనలు, సవరణల ప్రతిపాదనలను స్పష్టంగా వినిపిస్తాం. కేంద్ర వైఖరిని నిరసిస్తూ కర్ణాటక, కేరళతో కలిసి ఉమ్మడి పోరాటం చేస్తాం" అని వివరించారు.



## కార్పొరేషన్లు గెలవాలి..

# కాంగ్రెస్‌ను దించాలి

- పార్టీ శ్రేణులకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబిన్ దిశానిర్దేశం
- యువతకు ఉద్యోగ కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రజల ఆకాంక్షలను చిదిమేశాయని ధ్వజం

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌ను గద్దె దించడమే ధ్యేయంగా వచ్చే రెండున్నరేళ్లపాటు యావత్‌పార్టీ ముందుకు సాగాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబిన్ పిలుపునిచ్చారు. అధికార కాంగ్రెస్ అవినీతికి వ్యతిరేకంగా ఎంపీలు మొదలు అన్ని స్థాయిల వారు తమ పరిధులు, క్షేత్రాల్లో పోరాడి, ఎక్కడికక్కడ ప్రజల మద్దతును కూడగట్టాలన్నారు. ఆదివారం రాత్రి బీజేపీ కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో జరగబోయే ప్రతీ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించేలా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లు, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలోని ప్రతి గడపకు తీసుకెళ్లి రాష్ట్రాభివృద్ధి, ప్రజల పురోగతి కోసం అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనిపై వెంటనే యువ మోర్చా ఆధ్వర్యంలో రోడ్డెక్కి విద్యార్థి, యువత మద్దతును కూడగట్టే దిశలో కార్యాచరణను ప్రారంభిస్తుందని ప్రకటించారు. రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ పూర్తిస్థాయిలో సహకరిస్తే.. తెలంగాణ ఏర్పడ్డాక గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆకాంక్షలను పూర్తిగా చిదిమేశాయని మండిపడ్డారు. ప్రధానంగా నీటిపారుదల రంగంలో భారీ అవినీతికి తెరతీసి తెలంగాణలోని బీడుబారిన పొలాలకు సాగునీరు చేరకుండా అడ్డుకున్నాయని ధ్వజమెత్తారు. నెల రోజుల్లో వాతావరణం మారాలి: 'తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే ఏకైక లక్ష్యం. నెల రోజుల్లో ఆ వాతావరణం క్రియేట్ చేయాలి. ఎవరో వస్తారు కాదు. మీరు ఒక నేరేటివ్ క్రియేటివ్ చేయాలి. మీరు అది క్రియేట్

- మిగతా 2వ పేజీలో

# కార్పొరేషన్లు గెలవాలి.. కాంగ్రెస్‌ను దించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశాక అప్పుడు హైకమాండ్ నుంచి ఏం చేయాలో అది చేస్తాం. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి పూర్తి స్కోప్ ఉంది. కులపిచ్చి బంద్ చేయండి..మీరు ఇలాగే ఉంటే పార్టీ ముందుకు పోదు. ఇకనైనా మారండి. పార్టీ ఫస్ట్..లీడర్ నెక్టస్. ఎవరు ఏం చేస్తున్నారో నాకు ఐడియా ఉంది. కష్టపడి పని చేయండి. ఐక్యంగా ముందుకు సాగాలి. నేను గతంలో తెలంగాణలో పర్యటించాను. నాకు కొంత ఐడియా ఉంది. ఇవాళ తేదీ గుర్తు పెట్టుకోండి. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఇది గుర్తు చేసుకోవాలి' అని నితిన్‌నబిన్ చెప్పారు. ఆదివారం ఆయన పాల్గొన్న మూడు సమావేశాల్లోనూ దశాబ్దాలుగా తెలంగాణతో బీజేపీకున్న అనుబంధం, కార్యకర్తల త్యాగం, బలమైన కేడర్ తదితరాలను ప్రస్తావించారు. మధ్యాహ్నం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకొని, అక్కడి నుంచి ఊట్‌పల్లిలో రంగారెడ్డి రూరల్ జిల్లా కార్యాలయం, మరో 8 జిల్లాల ఆఫీస్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. సాయంత్రం 5 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల పరిధిలోని పోలింగ్ బూత్‌ల అధ్యక్షులను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఘట్‌కేసర్‌లోని వీబీఐటీ క్యాంపస్‌లో 'స్టూడెంట్స్ అండ్ యూత్ కాన్‌క్లేవ్'లో యువత, విద్యార్థులతో సమావేశం అవుతారు. అక్కడి నుంచి భువనగిరి మీదుగా వరంగల్‌కు చేరుకొని, మధ్యాహ్నం 2 గంటలకు హనుమకొండలోని అశోక కన్వెన్షన్‌లో గిరిజన, ఆదివాసీ నాయకులతో, సాయంత్రం 4 గంటలకు వరంగల్‌లోని ఆర్ట్స్‌కాలేజీ గ్రౌండ్స్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులతో భేటీ జరగనుంది. రాత్రికి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

# మళ్లీ దాడులు షురూ

(మొదటి పేజీ తరువాయి)

దాడులు జరగడం గమనార్హం. తాజా దాడులపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి స్పందించారు. ఆదివారం ఇరాక్‌లో పర్యటన సందర్భంగా బాగ్దాద్‌లో ఆయన మాట్లాడారు. "ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా తీసుకునే నిర్ణయాలు హోర్ముజ్ జలసంధిలో కొత్త ఉద్రిక్తతలను రాజేయడం ఖాయం. గత రెండ్రోజులుగా జరుగుతున్న పరిణామాలే ఇందుకు నిదర్శనం. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపేలా అమెరికా ఒత్తిడితేవాల్సిందే" అని అన్నారు. ఆదివారం ఉదయం ఇరాన్ నుంచి దూసుకొచ్చిన క్షిపణులను విజయవంతంగా అడ్డుకున్నామని కువైట్ తెలిపింది.

### వాళ్లు బుద్ధి తెచ్చుకోరేమో: ట్రంప్

ఇరాన్‌పై దాడిని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమర్థించుకున్నారు. ఈ మేరకు ఆదివారం 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్‌పెట్టారు. "కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇరాన్‌కు బుద్ధిచెప్పేందుకే మేం ఇరాన్ క్షిపణి, డ్రోన్ స్థావరాలపై, రాడార్ వ్యవస్థలపై దాడి చేశాం. ఇరాన్ ఎప్పటికీ బుద్ధి తెచ్చుకోదేమో. ఇలాగే కొనసాగితే మేం శాంతియుతంగా ఉండలేం" అని అన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

భారత నౌకాదళంలో చేరాయి. వీటి డిజైన్ నుంచి తయారీ వరకు అంతా స్వదేశీ పరిజ్ఞానమే. విమానయాన రంగంలోనూ భారత్ మరో ఘనత సాధించింది. మొట్టమొదటి 'మేడ్ ఇన్ ఇండియా'సి--295 సైనిక రవాణా విమానం తొలి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఇలాంటి 40 విమానాలు మన దేశంలోనే తయారవుతున్నాయి" అని అన్నారు.

### సామాన్యులకు బీమా భద్రత

"బీమా పథకాలు సామాన్యుల జీవితాలకు భద్రత కల్పిస్తున్నాయి. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బహదూర్‌పురాకు చెందిన పెత్కర్ కుటుంబం వివాహ వేడుక సందర్భంగా 3,500 మంది గ్రామస్థులకు రూ.లక్ష చొప్పున ప్రమాద బీమా సదుపాయం కల్పించడం హర్షణీయం. అందుకు వారిని అభినందిస్తున్నా. కేంద్ర ప్రభుత్వం సైతం కోట్లాది మందికి బీమా రక్షణ కల్పిస్తోంది. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద కేవలం రూ.20 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా లభిస్తోంది. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద ఏడాదికి రూ.436 ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమా అందుతోంది" అని అన్నారు.

### మూఢ నమ్మకాలపై అస్సాం మహిళల పోరు

"మూఢ నమ్మకాలను సైన్స్, తర్కంతో పారదోలవచ్చని అస్సాం మహిళలు నిరూపించారు. పరిసరాలను శుభ్రపర్చి పర్యావరణానికి మేలు చేసే హర్గిలా అనే అరుదైన పక్షిని అపశకునంగా భావించి చెట్లను నరికివేస్తూ వాటిని తరిమేసేవారు. అయితే, జీవ శాస్త్రవేత్త పూర్ణిమా దేవి బర్మన్ చొరవతో అస్సాం మహిళలు 'హర్గిలా ఆర్మీ'గా ఏర్పడి ఆ పక్షులను సంరక్షిస్తున్నారు. హర్గిలా పక్షులు అపశకునం కాదని రుజువు చేస్తున్నారు. ఆ పక్షులు నేడు అస్సాం గ్రామాలకు గొప్ప గుర్తింపుగా మారాయి " అని అన్నారు.

### మేఘాలయా వేర్ల వంతెనలు..

"మేఘాలయాలో దశాబ్దాల పాటు రబ్బరు చెట్ల వేర్లను పరస్పరం అనుసంధానించి సహజసిద్ధంగా నిర్మించిన వేర్ల వంతెనలు నిజంగా అద్భుతం. ఈ వంతెనల సంరక్షణకు 50 ఏళ్లుగా కృషి చేస్తున్న హాలీవార్‌కు ఈ ఏడాది పద్మ పురస్కారం లభించింది. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా బియోరాలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి 'ఎకో--బ్రిక్స్'గా మార్చి బహిరంగ ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దడానికి స్థానిక మహిళలు కృషి చేస్తుండడం ఎంతైనా ప్రశంసనీయం" అని అన్నారు.

### వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తిని చాటిచెప్పాలి

"గణేశ్ చతుర్థి ఉత్సవాలకు సంబంధించిన అంశంపై మాట్లాడాలని కోరుతూ చాలామంది నాకు లేఖలు రాశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించడం మానుకోవాలి. పర్యావరణాన్ని కాపాడేందుకు దేశీయ మట్టితో చేసిన విగ్రహాలనే పూజించాలి. వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తిని చాటిచెప్పాలి"అని మోదీ పిలుపునిచ్చారు.

### నా వినతిని ప్రజలు అర్థం చేసుకున్నారు

నా విజ్ఞప్తిని మన్నించినందుకు దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. పశ్చిమాసియా పరిస్థితుల దృష్ట్యా కొంతకాలం పాటు బంగారం కొనుగోలు చేయొద్దని, విదేశీ విహార యాత్రలు వాయిదా వేసుకోవాలని, చమురును ఆదా చేయడానికి కార్‌పూలింగ్ పద్ధతిని పాటించాలని కోరాను. ప్రజలు నా వినతిని అర్థం చేసుకున్నందుకు సంతోషంగా ఉంది. సీషెల్స్‌కు ఒక వేగవంతమైన గస్తీ నౌకను బహుమతిగా ఇవ్వడం, రక్షణ దళానికి 10 యుటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ తరగతి పడవలను అప్పగించడం, తీర రక్షక దళం బలోపేతానికి సహకరించడం, గ్లాస్ కాక్‌పిట్‌తో ఒక డోర్నియర్ విమానాన్ని ఉన్నతీకరించడం వంటి అంశాలను ఇరు పక్షాలు ప్రకటించాయి. దౌత్య శిక్షణ కోసం సుష్మా స్వరాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ సర?వస్, సీషెల్స్ విదేశీ వ్యవహారాల శాఖ మధ్య ఒప్పందం కుదిరింది. ప్రధాని మోదీకి సీషెల్స్ ప్రభుత్వం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'అనే గౌరవ పురస్కారాన్ని ప్రదానం చేసింది. సీషెల్స్ అధ్యక్షుడు హెర్మినీ ఆయనను ఈ పురస్కారంతో సత్కరించారు. పర్యావరణ పరిరక్షణ పట్ల మోదీ చూపుతున్న నిబద్ధత, చిన్న ద్వీప దేశాల ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషికి ఈ గౌరవాన్ని అందించారు. వాతావరణ మార్పులు విసురుతున్న సవాళ్లతో పోరాడుతున్న దేశాలకు, పర్యావరణ పరిరక్షణను భవిష్యత్ తరాల పట్ల తమ బాధ్యతగా భావిస్తున్న దేశాలకు అవార్డ్‌ను అంకితం చేస్తున్నట్లు మోదీ ప్రకటించారు.

# మేం సిద్ధం.. మీరు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)



వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన హ్యామ్ రోడ్ల పైలాన్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

### 2034 వరకు మాదే అధికారం..

'మా ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్‌కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే.. కాంగ్రెస్ రెండున్నరేళ్లలో ఏమీ చేయలేదని బీజేపీ, బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కేసీఆర్ శుక్రాచార్యుడిలా ఫామ్‌హౌస్‌లో ఉంటే కేటీఆర్, హరీశ్‌లు బిల్లారంగా తరహాలో తెలంగాణలో తిరుగుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం పోవాలని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు చెబుతున్నారు. వాస్తవానికి ప్రజలు అలా ఏమీ కోరుకోవడం లేదు. వారి కుటుంబం, వారికి సంబంధించిన వారే కోరుకుంటున్నారు. సింగరేణిలో టెండర్ ప్రక్రియ పూర్తి కాకముందే ఆరోపణలు చేశారు. వారు ఎన్ని నాటకాలు వేసినా తెలంగాణ ప్రజలు నమ్మరు. వారు సామాజికంగా బీఆర్‌ఎస్‌ను బహిష్కరించారు. 2034 వరకు మేమే అధికారంలో ఉంటాం. పదేళ్లు వెనక్కు తిరగకుండా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం. మాకు ప్రజలు అండగా ఉండాలి..' అని సీఎం కోరారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీ, కోమటిరెడ్డి త్యాగాలను ఏమనాలి?

'బీఆర్‌ఎస్ త్యాగాల పునాదులపై తెలంగాణ వచ్చిందన్నారు. మీవి త్యాగాలా? ఆ పేరుతో రాజీనామాలు చేసి ఎన్నికలు తెచ్చి కలెక్షన్లు చేశారు. మీరు చేసినవే త్యాగాలంటే.. కొండా లక్ష్మణ్ బాపూజీ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన త్యాగాలను ఏమనాలి? 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవికి రాజీనామా చేసి మళ్లీ మంత్రి పదవి తీసుకోలేదు. మలి దశ ఉద్యమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవి వదిలేసి, నల్లగొండ గడ్డపై తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశారు. తెలంగాణ వచ్చాకే పదవి తీసుకుంటానని ప్రతినబూని వచ్చాకే మళ్లీ మంత్రి పదవి తీసుకున్నారు. రూ.100 పెట్రోలు తెచ్చుకుని 1 రూపాయి అగ్గిపెట్టె తెచ్చుకోలేని హరీశ్‌రావుది త్యాగమా? శ్రీకాంతచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్యలది త్యాగమా? అగ్గిపెట్టె హరీశ్‌రావు ఆర్థిక మంత్రిగా, నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేసినప్పుడు తెలంగాణ అప్పులు రూ.69 వేల కోట్లు ఉంటే బీఆర్‌ఎస్ పాలనలో రూ.8.11 లక్షల కోట్లకు పెంచారు. అలాంటి వారి దోపిడీని ప్రజలు ఇంకా సహించాలా? పదేళ్లలోనే వందేళ్ల విధ్వంసాన్ని సృష్టించిన మిమ్మల్ని ఏమనాలి?..' అని రేవంత్ ప్రశ్నించారు.

### ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే కడుపు మంట ఎందుకు?

'రూ.16 వేల కోట్లు పెట్టి పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం. ఫామ్ హౌస్‌లో ఉండే కేసీఆర్ ఏం తింటున్నారో, తండాలో ఉండే గిరిజన బిడ్డలు కూడా ఆ సన్న బియ్యమే తింటున్నారు. బీఆర్‌ఎస్ నేతలకు దౌటు ఉంటే తండాలు, గూడేలకు వెళ్లి సన్న బియ్యం తింటున్నారో? లేదో? చూసి రావాలి. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదు. మేము రెండున్నరేళ్లలో 4.5 లక్షల ఇళ్లు కట్టిస్తుంటే బీఆర్‌ఎస్ నేతలకు కడుపు మండుతోంది. పేదవాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్న వారికి కడుపుమంట ఎందుకు? తండ్రి, కొడుకు, అల్లుడికి ఫామ్ హౌస్‌లు, పదవులు తప్ప ప్రజల గురించి ఆలోచనే లేదు. పరీక్షలు పెట్టి పేపర్లు అమ్ముకుని వేల కోట్ల అక్రమాలకు పాల్పడ్డారు..' అని సీఎం దుయ్యబట్టారు.

### వందలాది అంబేద్కర్‌లు తయారు కావాలి

'మా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. యంగ్ ఇండియా స్కూల్స్, స్కిల్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి పేద బిడ్డ పెద్ద చదువులు చదవాలి. వందల మంది అంబేద్కర్‌లు తయారు కావాలి.

### అడ్డు పడితే మూసీలో వేసి తొక్కుతా..

మూసీ ప్రక్షాళన చేసి తీరుతా. ఎవరు అడ్డు పడినా మూసీలో వేసి తొక్కుతా. మోదీ సబర్మతే కాదు..ఢిల్లీ యమునా కాదు.. యోగి గంగా నది కాదు.. దేశానికి ఎవరొచ్చినా మూసీ ప్రక్షాళన చూడటానికే రావాలనేలా, దేశానికే తలమానికంగా ఉండేలా మూసీని ప్రక్షాళన చేస్తా. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎస్‌ఎల్‌బీసీ పూర్తి చేసి కృష్ణా జలాలను నల్లగొండ గడ్డపై పారించి రైతులకు సాగునీరు అందిస్తా. డిండి ఎత్తిపోతలను కూడా పూర్తి చేస్తా..' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

### చరిత్రలో మొదటిసారిగా..: భట్టి

దేశంలోనే ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా రూ.23 వేల కోట్లతో రోడ్ల పథకాన్ని ప్రారంభించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. రాష్ట్రంలో మొత్తంగా రూ. 90 వేల కోట్లతో రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించడం ద్వారా తెలంగాణ భవిష్యత్‌కు అద్భుతమైన పునాదులు వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అహంకారంతో ప్రజలను హింసించిందని, తమ ప్రభుత్వం మానవీయ కోణంలో ప్రజల అవసరాలను తీర్చే కార్యక్రమాలు చేస్తోందని చెప్పారు.

### మొదటి వరుసలో నల్లగొండ

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..ధాన్యం కొనుగోళ్లలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంటే, రాష్ట్రంలో నల్లగొండ జిల్లా మొదటి వరుసలో ఉందన్నారు. ఒక్క యాసంగి సీజన్‌లోనే 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో రూ.19,013 కోట్లు వేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ.79,886 కోట్లు వేశామని తెలిపారు.

### ఏపీలో రూ.3 వేల కోట్లు..ఇక్కడ 26 వేల కోట్లు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో రూ.3 వేల కోట్లతో రోడ్డు పనులు చేస్తుంటే రాష్ట్రంలో రూ.6 వేల కోట్లతో చేస్తున్నామని చెప్పారు. దానికి అదనంగా రూ.13 వేల కోట్లతో హ్యామ్ రోడ్లు, పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.7 వేల కోట్లతో హ్యామ్ రోడ్లు, శాఖాపరంగా అన్నీ కలిపి రూ.26 కోట్లతో రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఎస్–ఎల్‌బీసీ డి?రస్టిబ్యూటరీ పనులతో పాటు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, దాన్ని వెంటే బుల్లెట్ ట్రెయిన్ నిర్మాణానికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమయ్యాయని, అవీ కలిపితే రోడ్ల పనులు దాదాపు రూ. 80 వేల కోట్లకు చేరతాయని చెప్పారు. బీఆర్‌ఎస్ నేతలు.. టెండర్లు ఓపెన్ చేయకుండానే స్కామ్‌లు జరిగాయని ఆరోపించడం దురదృష్టకరమన్నారు. 'ఇప్పుడు టెండర్లు తెరిచాం. పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి. గతంలో మీరు చేసినప్పటి రేట్లు ఇప్పటి రేట్లు చూసుకోవాలి' అని ఆయన హితవు పలికారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

# రేవంత్‌కు పాతకేసుల భయం

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. అబద్ధాల పునాదుల మీద నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ఖతమవుతుంద న్నారు. రేవంత్ బ్రదర్స్ దోపిడీతో రియల్ ఎస్టేట్ కుదేలైందని తెలిపారు. కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ తదితరులు దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నా రు. 100 రోజుల్లో 100 హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిం దని, ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్రంలో అమలవుతున్న ఎస్‌ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో యుద్ధానికి సిద్ధం కావాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ పోవాలి, కేసీఆర్ రావాలని నినాదంతోనే ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఆదివారం వికారాబాద్ నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు, సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన కేటీఆర్‌కు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గొలికర్ ఫంక్షన్ హాల్లో మెతుకు ఆనంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ 10 ఏళ్ల పాలనపై సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించారు. పదేళ్లలో కేసీఆర్ రెండు లక్షలా 80 వేల కోట్ల అప్పే చేశారని కేటీఆర్ తెలిపారు. కానీ సీఎం, స్పీకర్ లాంటి వాళ్లు కేసీఆర్ 8 లక్షల కోట్లు అప్పు చేసినట్లు తప్పుడు ప్రచారానికి ఒడిగట్టారని చెప్పారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని, ఆ మొత్తాన్ని రైతులకు, పేదల సంక్షేమానికే ఖర్చు చేశారని వివరించారు. సమయానికి మంచినీళ్లు ఇచ్చామని, 200 పెన్షన్‌ను రెండువేలకు పెంచామన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేశామని, సమయానికి రైతుల ఖాతాలో రైతుబంధు వేశామని పేర్కొన్నారు. 7 లక్షల మంది పిల్లలకు ఉచిత చదువులు చదివించామని, 14 లక్షల మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి ఇచ్చామని వివరించారు. వికారాబాద్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి, జిల్లా కలెక్టర్ కార్యాలయం కట్టించామన్నారు. వికారాబాద్ జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు చేశామని కేటీఆర్ తెలిపారు. రూ.73 వేలకోట్లను 76 లక్షలమంది రైతుల ఖాతాల్లో జమ చేసిన మొనగాడు కేసీఆర్ అని కేటీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 100 హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి 30 నెలలు గడుస్తున్నా ఎందుకు హామీలు అమలు చేయలేదో ప్రజలకు చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభ పెట్టిన ప్రసాద్‌కుమార్ హామీల హమలుపై ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. దుర్యోధనుడి లాంటి రేవంత్‌రెడ్డి చేసే పనులు ధృతరాష్ట్రుడి లాంటి ప్రసాద్‌కుమార్‌కు కనిపించడం లేదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతకాక అప్పుల పాలయ్యామని చేతులెత్తేశాడనే, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

### రేవంత్ బ్రదర్స్ దోపిడీతో రియల్ మాయం

రేవంత్‌రెడ్డి బ్రదర్స్ గుప్పిట్లో భూమి మొత్తం ఉండడంతో రియల్ ఎస్టేట్ పూర్తిగా స్తంభించిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే కేసులు వేసి అడ్డుపడినట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ 90 శాతం పనులు పూర్తి చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క అడుగు కూడా ముందుకి వేయలేదని స్పష్టం చేశారు. పాలమూరు పనులు జరగకపోతున్నా, వికారాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్లన్నీ గుంతలుగా మారినా స్పీకర్‌కు ఎందుకు కనిపించడం లేదని కేటీఆర్ నిలదీశారు.

### ఎస్‌ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

సార్వత్రిక ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉందనే మొద్దు నిద్రలో ఉంటే నష్టం జరుగుతుందని కేటీఆర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. యుద్ధానికి చాలా సమయం ఉన్నా ఇప్పుడే క్షేత్రస్థాయిలో బూతుస్థాయిలో సభ్యత్వం చేయడంతోపాటు చురుకుగా పనిచేయాలన్నారు. సర్‌పై ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండి, ఓట్లు పోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, శుభప్రద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేవలం కమీషన్ల కోసమే మూసీ ప్రక్షాళన చేపట్టారని కేటీఆర్ ఆరోపించారు. మూసీ నది పుట్టిన కాడ మూసీని చంపేసి.. మూసీ నది ప్రక్షాళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దామగుండం అడవిలో నేవీ రాడర్ ఏర్పాటుకు 2,900 ఎకరాలను అప్పగించాలని కేసీఆర్‌పై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తే.. కేసీఆర్ ససేమీర అన్నారని కేటీఆర్ తెలిపారు. దామగుండం అడవిని నేవీ రాడర్‌కు అప్పగిస్తే 12 లక్షల చెట్లను నరికివేస్తారనే ఉద్దేశంతో కేసీఆర్ అందుకు ఒప్పుకోలేదని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి మోదీ అంటే భయమని, పాత కేసులను తీసి జైల్లో వేయిస్తారనే భయంతోనే అడగ్గానే దామగుండం భూమిని అప్పగించారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసే వికారాబాద్ అడవులకు ఉరివేశాయని ఆరోపించారు.

# హిందూ మహాసముద్రం అవకాశాల సంద్రం

(మొదటి పేజీ తరువాయి)

శ్రేయస్సుతో పాటు సముద్ర భద్రత కూడిన సుసంపన్న హిందూ మహాసముద్రాన్ని భారతదేశం ఆకాంక్షిస్తోందని అన్నారు. భారత్, సీషెల్స్ దేశాల రక్షణ, భద్రతలు ఒకదానికొకటి విడదీయరానివని స్పష్టంచేశారు. హిందూ మహాసముద్రాన్ని అవకాశాల సముద్రంగా మార్చడమే తమ ధ్యేయమని ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ ఆదివారం సీషెల్స్‌లోని విక్టోరియా నగరంలో సీషెల్స్ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీతో సమావేశమయ్యారు. ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకారంపై విస్తృతంగా చర్చించారు. ఉమ్మడి ప్రయోజనాలతో ముడిపడి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. హెర్మినీతో భేటీ అనంతరం మోదీ మాట్లాడారు. హిందూ మహాసముద్రం మన ఉమ్మడి ఇల్లు అని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. సముద్ర భద్రత, సుస్థిరత, శ్రేయస్సు మన ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. భారతదేశపు మహాసాగర్ (ప్రాంతాలవ్యాప్తంగా భద్రత, వృద్ధి కోసం పరస్పర మరియు సంపూర్ణ పురోగతి) దార్శనికతకు ఇదే మూలమని తెలిపారు.

### వృద్ధి కోసం నూతన అవకాశాల అన్వేషణ

భారత్, సీషెల్స్ మధ్య ద్వైపాక్షిక ఆర్థిక సహకారాన్ని మరింత పటిష్టంగా తీర్చిదిద్దడంపై చర్చించినట్లు ప్రధానమంత్రి వెల్లడించారు. పరిశ్రమలు, అనుసంధానం, టెక్నాలజీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు సహా ఇతర రంగాల్లో వృద్ధి కోసం రెండు దేశాలు నూతన అవకాశాలను అన్వేషిస్తాయని చెప్పారు.

### వాతావరణ మార్పులపై పోరాడుదాం

తర్వాత సీషెల్స్ నేషనల్ అసెంబ్లీలో మోదీ మాట్లాడారు. వాతావరణ మార్పుల వల్ల గ్లోబల్ సౌత్ దేశాలు.. ముఖ్యంగా ద్వీప దేశాలు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. వాతావరణ మార్పుల ప్రభావాలు ఇప్పటికే తీరప్రాంతాలు, సముద్ర జీవావరణ వ్యవస్థలు, వాతావరణ సరళి, సమాజాలపై కనిపిస్తున్నాయని చెప్పారు. ఆయన ఆదివారం సీషెల్స్ జాతీయ అసెంబ్లీలో ప్రసంగించారు. వాతావరణ మార్పులకు అతి తక్కువగా కారణమైవారు దాని పర్యవసానాల అత్యధిక భారాన్ని మోయకూడదని స్పష్టంచేశారు. వాతావరణ మార్పుల నియంత్రణకు ప్రపంచ దేశాలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరింత సమ్మిళిత ప్రపంచం, సమకాలీన వాస్తవాలను ప్రతిబింబించే అంతర్జాతీయ సంస్థల పట్ల భారత్, సీషెల్స్ ఒకే దృక్పథాన్ని పంచుకుంటున్నాయని గుర్తుచేశారు. గ్లోబల్ సౌత్ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి నిబద్ధతను చాటుతున్నాయని పేర్కొన్నారు.

### 19 కీలక అంశాలపై నిర్ణయం

రక్షణ, సముద్ర భద్రత, డిజిటల్ చెల్లింపులు, అంతరిక్షం, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, విద్య వంటి పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని భారత్, సీషెల్స్ తీర్మానించుకున్నాయి. భారత ప్రధాని మోదీ, సీషెల్స్ అధ్యక్షుడు హెర్మినీ మధ్య ఆదివారం జరిగిన చర్చల్లో 19 అంశాలపై నిర్ణయానికి వచ్చారు. ఇందులో నేరస్తుల అప్పగింత ఒప్పందం, బాహ్య అంతరిక్షాన్ని శాంతియుత ప్రయోజనాల కోసం ఉపయోగించు కోవడంలో సహకార ఒప్పందం, సీషెల్స్‌లో యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే ఒప్పందం, ఎక్స్‌పోర్ట్--ఇంపోర్ట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సమగ్ర రుణ ఒప్పందం, నూతన సీషెల్స్ జాతీయ ఆసుపత్రికి సహకార ఒప్పందం ఉన్నాయి.



## బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష
- టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 28(ప్రజాతీర్పు )**

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల చోరీ జరిగిన మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మంత్రి సందర్శించి ఘటనపై ఆరా తీశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు ఇంద్రప్రస్థ గెస్ట్ హౌస్‌లో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు, టెండర్ల ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి, ఆలయ ఈవో అంజనాదేవితో మంత్రి సమీక్ష నిర్వహించారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గడి పాఠశాలలో ఘనంగా "డాన్ టు దస్క్" సేవా కార్యక్రమం

- వాసవి క్లబ్ గ్రేటర్ కోరుట్ల ఆధ్వర్యంలో నిర్వహణ – ముఖ్య అతిథిగా చందా శ్రీధర్

**కోరుట్ల జూన్ 28 ప్రజాతీర్పు**

ప్రాథమిక పాఠశాల ఎస్.ఆర్.ఎస్.పీ క్యాంప్, గడి కల్లూరు రోడ్, కోరుట్లలో ఆదివారం వాసవి క్లబ్ గ్రేటర్ కోరుట్ల ఆధ్వర్యంలో "డాన్ టు దస్క్" సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అలాగే పాఠశాలలో అత్యధికంగా 355 మంది విద్యార్థుల నమోదుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజును శాలువాతో ఘనంగా ఈ సన్మానించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చందా శ్రీధర్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో సమన్వయకర్త హరిశివ రామకృష్ణ, రీజినల్ చైర్‌పర్సన్ ముక్క కిషన్, వాసవి క్లబ్ గ్రేటర్ కోరుట్ల అధ్యక్షులు ఓజ్జల వెంకటరమణ, కార్యదర్శి ముక్క శ్యాంసుందర్, కోశాధికారి జిల్లా రాజశేఖర్, నీలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపడుతున్న విద్యా, పర్యావరణ అభివృద్ధి కార్యక్రమాలను అతిథులు అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.



## పది సంవత్సరాలు పాలించిన పాలకులు బాసర క్షేత్రాన్ని పట్టించుకోలేదు

- నిధులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే
- 700 కోట్ల నిధులు కేటాయించి, 28 ప్యాకేజ్ పూర్తి చేస్తే 50,వేల ఎకరాలకు సాగునీరు
- నిధులు ఇవ్వాలని మంత్రి జూపల్లి ని కోరిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) జూన్ 28**

గత పది సంవత్సరాల పాలనలో నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకబడిందని పదేపదే అసెంబ్లీలో తాను ప్రస్తావించడం జరిగిందని, బాసర క్షేత్రం పై పలుమార్లు మాట్లాడడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర అమ్మవారి ఆలయానికి 350 కోట్లు కేటాయించి, పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. భైంసాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కి మంత్రి జూపల్లి కృష్ణారావు రావడంతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం, అప్పటి పాలకులు బాసరను విస్మరించారని 50 కోట్లు అప్పట్లో కేటాయించి, పనులు చేయలేదన్నారు. ముధోల్ నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చారని ఇది మా ప్రభుత్వం అన్నారు. రాజశేఖర్ రెడ్డి కలలుగన్న 28 ప్యాకేజీ పూర్తి చేస్తే ముధోల్ నియోజకవర్గం లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, 700 కోట్లు కేటాయించి ప్యాకేజీ పనులు పూర్తి చేయాల్సిందిగా కోరారు. అప్పటి ప్రభుత్వం పాలకులు భైంసాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకముందే ప్రారంభించారని, సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడంతో డ్రైనేజీ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చి పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చామన్నారు.

# దాతల సహాయంతో 33,600 రూ, స్రవంతికి అందించిన తిలక్ గ్రౌండ్ వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 28**



తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో నిరుపేదరాలుకు దాతల సహాయం కోసం ఎదురు బెల్లంపల్లి టేకుల బస్తి నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ కాటన్ రవికుమార్ వారి భార్య స్రవంతి కొద్దిరోజులు అనారోగ్యంతో శ్రీ లక్ష్మి నరసింహ హాస్పిటల్ కరీంనగర్ లో వైద్య చికిత్స పొందుతూ తుది పరిస్థితి చాలా సీరియస్ గా ఉండడంతో దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న ఈ నిరుపేద కుటుంబాన్ని తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు 10.000, రూ,వారికి అందివ్వడం జరిగింది పరిస్థితిని చూసి దాతలు ముందుకు వస్తున్నారు. ముడిమడుగుల శంకర్ 5000,రూ, నాతారి స్వామి 3000, రూ, మహేందర్ చౌదరి 1500,రూ,రంగ రామన్న 1200,రూ,ఎలక వెంకటేశ్వర్ 1000,రూ,నివాస్ రాజు 1000,రూ,దత్త త్రేయ ట్రేడర్స్ 1000,రూ,బాల నాందేవ్ 600,రూ రత్నం రాజన్న 500. రూ,కంటే వాడ నాగేష్ కుమార్ 500,రూ,పాత భాస్కర్ 500,రూ,కుమ్మరి కుంట శ్రీనివాస్ 500,రూ కలవేని నరసయ్య 500,రూ, గైని మల్లేష్ 500,రూ,సారం నర్సయ్య 500,రూ బోనగిరి సుగుణాకర్ 500,రూ,గంట శ్రీనివాస్ 500,ఏనుగు నరేష్ 500,రూ,గరిగె రాజ్ కుమార్ 500,రూ రామోజీ లక్ష్మణ్ చారి 500,రూ,కజ్జం రమేష్ 500,రూ,గెల్లీ జయరాం యాదవ్ 500,రూ పాండు 500,రూ,భోగ శ్రీనివాస్ 200, రూ,భీమిని కనకయ్యగౌడ్ 200,రూ,దేవరకొండ చంద్రశేఖర్ 200,గరిగె వేణు గోపాల్ 200,రూ,నాగుల లింగయ్య 200,రూ,ముత్తే వెంకటరాజం 200, డోలి సుకుమార్ 200, మెరుగు నరసింహ స్వామి 200,రూ, రత్నం ఐలయ్య 200,రూ, 200,రూ,స్రవంతి కి ఆపరేషన్ ఖర్చు 5 లక్షలు రూపాయలు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో అంత సోమత లేక దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న స్రవంతి కుటుంబ సభ్యులకు 33 వెయ్యిల 600 వందలు రూపాయలు వారికి ఇవ్వడం జరిగింది సాయం చేసిన ప్రతి ఒక్క దాతకు ధన్యవాదాలు మీ అధ్యక్షులు రంగ రామన్న, ప్రధాన కార్యదర్శి కంటెవాడ నాగేష్ కుమార్,కోశాధికారి కజ్జం రమేష్,తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసిన టిపిసిసి డాక్టర్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డా.వీరన్న నాయక్

### నిరుపేద కుటుంబానికి సహాయం అందజేసిన డాక్టర్.వీరన్న నాయక్

**కురవి జూన్ 27 (ప్రజా తీర్పు విలేఖరి)**

పోలియో ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమం పల్స్ పోలియో కార్యక్రమాన్ని కురవి మండలం లోని మోదుగుల గూడెం గ్రామంలో ఆదివారం నాడు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం లో టిపిసిసి డాక్టర్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డా.వీరన్న నాయక్ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం అదే గ్రామంలో నిరుపేద కుటుంబం తన తండ్రి గారైన గోపా నాయక్ జ్ఞాపకార్థం గా ఎస్.కె.సైదులు కుటుంబానికి 25 కేజీల బియ్యం సహాయం అందించి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోదుగుల గూడెం గ్రామ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ దయ్యాల శ్రీధర్ గౌడ్, జుజ్జుర్ తండా గ్రామ ఉపసర్పంచ్ ధారావత్ శరత్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి,మోదుగుల గూడెం అధ్యక్షులు కోడి రాములు,ఏఎన్ఎం కుమారి దేవి, వార్డు సభ్యులు కందిపాటి కవిత – వీరన్న,గడీల పద్మ – పుల్లయ్య,బానోత్ సురేష్,చిలకబత్తిని స్పందన కూమార్,కందిపాటి వెంకన్న,బాబు, నరేష్,ఆశా కార్యకర్తలు కందిపాటి సుజాత,లైలా,మాధ మల్లయ్య, దయ్యాల మల్లయ్య,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష
- టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజాతీర్పు భైంసా) జూన్ 28**



నిర్మల్ జిల్లా బాసరలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతంపలికారు. అనంతరం ఇటీవల చోరీ జరిగిన మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మంత్రి సందర్శించి ఘటనపై ఆరా తీశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు ఇంద్రప్రస్థ గెస్ట్ హౌస్‌లో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు, టెండర్ల ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి, ఆలయ ఈవో అంజనాదేవితో మంత్రి సమీక్ష నిర్వహించారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పోలియో రహిత సమాజనికి అందరూ సహకరించాలి

- ఐదు ఏళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి
- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజాతీర్పు భైంసా) జూన్ 28**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు,వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడికి సన్మానం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 28**



ఇల్లందు :ఇటీవల జరిగిన ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన కొర్లపాటి శివ కిరణ్ ను ఆదివారం సుభాష్ నగర్ లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన టీయూడబ్ల్యూజే – ఐజేయు ఇల్లందు డివిజన్ మహాసభలో జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం శాలువతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉండి మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగా కొర్లపాటి శివకిరణ్ గెలవడం సంతోషకరమన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా సమస్యలు పరిష్కారం కాని పక్షంలో దానిని పత్రిక రూపంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జి.రమేష్, నాగచందు , కె.వి., గడ్డం వెంకటేశ్వర్లు, సుమంత్, పాషా, నూతన డివిజన్ అధ్యక్షులు మాదాసు నర్సి, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ రెడ్డి, కోశాధికారి నరేష్, వీరన్న, మహేందర్ రెడ్డి, ప్రశాంత్, కొత్త వెంకటేశ్వర్లు, సలీం, ఈనాడు రాజు, దేవి రెడ్డి, చారి, విజ్ఞాన్, పగడాల చందు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపురం మండల పరిసర ప్రాంతాల్లో చిరుత పులి సంచారం

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సర్పంచ్ దాసరి రమేష్
- బిమన భద్రత మన చేతుల్లోనే ఉంది. భయపడవద్దు. అప్రమత్తంగా ఉండండి
- ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్...

**ఖానాపూర్, జూన్ 28, ప్రజా తీర్పు ప్రతినిధి:**

ఖానాపురం గ్రామ పరిసర ప్రాంతాల్లో ఈ రోజు ఉదయం చిరుతపులి సంచరిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే ఫారెస్ట్అధికారులు,ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్దాసరిరమేష్,గ్రామస్తులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. చిరుత పులి సంచరించిన ప్రదేశంలో తడిమట్టిపై అడుగుజాడలను గుర్తించారు. ఫారెస్ట్ సిబ్బంది అడుగుజాడలను టేప్‌తో కొలిచి నమోదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ, "మన భద్రత మన చేతుల్లో ఉంది. ఎవరూభయపడవద్దు. కానీతప్పనిసరిగాఅప్రమత్తంగా ఉండాలి" అని మండల ప్రజలకు పిలుపునిచ్చారు.



**ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు:**

1. పిల్లలు, వృద్ధులు, మహిళలు ఒంటరిగా పొలాలకు, అడవి పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దు. 2. సాయంత్రం 6 గంటల తర్వాత అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలి. వెంట టార్చ్ లైట్, కర్ర తీసుకెళ్లాలి. 3. పశువులు, గొర్రెలు, మేకలను సురక్షిత ప్రదేశాల్లో కట్టేసి, కొట్టాల చుట్టూ లైట్లు ఏర్పాటు చేసుకోవాలి. 4. చిరుత పులి కనిపిస్తే దగ్గరకు వెళ్లవద్దు, గట్టిగా కేకలు వేయాలి. 5. వెంటనే 100 డయల్ చేయండి లేదా స్థానిక పోలీస్, ఫారెస్ట్అధికారులకు సమాచారంఅందించాలి. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ ఫారెస్ట్ అధికారులతో మాట్లాడుతూ, చిరుత పులి గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నందున ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని మరింత మంది సిబ్బందితో గస్తీ పెంచాలని, ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఫారెస్ట్ శాఖ గస్తీని ముమ్మరం చేసి,పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని కోరారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 28**



జగిత్యాల జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులను పోలియో రహిత భారత నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ చిన్నారులకు ఆదివారం పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశం నుండి పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలు, ప్రతి ప్రాంతంలో పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినందున సోషల్ మీడియా, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పోలియో బూత్‌లలో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశామని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా అధికారులు, వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోరే జయ గంగమల్లు, ఏనుగుల లావణ్య రాజేందర్, కూతురు శేఖర్, కూతురు రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (జిల్లా వైద్యాధికారి) డా. సుజాత, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డా. శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై మంత్రికి వినతి పత్రం

**మాజీ ఎమ్మెల్యే గాడ్డిగారి విఠల్ రెడ్డి**

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజాతీర్పు భైంసా) జూన్ 28**



నిర్మల్ జిల్లా భైంసా మండలం లోని పాల్సికర్ రంగారావు ప్రాజెక్టు లో ముంపు కు గురి అయినా గుండెగాం గ్రామం విషయం బాసరలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకీ తెలుపడం జరిగింది.వారు ఈ విషయంపై త్వరలోనే జిల్లా మరియు రాష్ట్ర సంబంధిత అధికారులతో సమావేశం జరుపుతానని హామీ ఇచ్చారు.అదేవిధంగా భైంసా పట్టణంలో హైకోర్టు స్టే వలన ఆగిపోయిన 8 వందల ఇందిరమ్మ ఇండ్లు గురించి కూడా మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అదేవిధంగా భైంసా పట్టణంలో సుమారు 20 సంవత్సరాల క్రితం పార్టీ బైపాస్ రోడ్డులో ఇరువైపులా సుమారు 1000 ఇండ్ల వరకు పునాది కట్టడం జరిగింది. వాటిలో కొన్ని సరిగా కొన్ని ఇండ్ల పునాది కూడా కూలిపోయినది.అప్పటి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఈ విషయం మంత్రివర్యులు దృష్టికి తీసుకురావడం జరిగింది. వీటిపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుందామని మంత్రి చెప్పడం జరిగింది అని పేర్కొన్నారు.



## పల్స్ పోలియో.కేంద్రాన్ని ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

- పోలియో రహిత సమాజం కోసం చిన్నారులకు పోలియో చుక్కలు వేయించండి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 28**

టేకులపల్లి: ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు లోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో భాగంగా ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి కంచర్ల వెంకటేష్, స్థానిక సర్పంచ్ పూల్ బంతి, ఉప సర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, పెద్దలు కోరం సురేందర్, కోయగూడెం సర్పంచ్ కోరం బోసు రాందాస్ నాయక్ కాలే ప్రసాద్ శివలాల్ లింబియా రవి పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ ఆరోగ్య విస్తరణ అధికారి పున్నమయ్య సూపర్వైజర్ కౌసల్య ఫార్మసీ ఆఫీసర్ కిరణ్ కుమారి నర్సింగ్ ఆఫీసర్ సుస్మిత అంగన్వాడీ సూపర్వైజర్లు నిర్మల లక్ష్మి పద్మ ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రెండు చుక్కలు.. చక్కని జీవితం

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిప్రారంభించిన సర్పంచ్, వైద్యాధికారిని...
- పోలియోరహితఖానాపురం గ్రామమే లక్ష్యం...

**ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్**

**ఖానాపూర్, జూన్ 28, ప్రజా తీర్పు ప్రతినిధి:**

ఖానాపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్,వైద్యాధికారి జ్యోతి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ...పోలియో రహిత సమాజాన్ని చూడడం కోసం 0-05 సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని రెండు చుక్కలతో చిన్నారుల చక్కని జీవితాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని దీనిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా టీకాలువేయించేబాధ్యతలను చూసుకోవాలని, ఇందులో మిస్సయిన పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయించే బాధ్యత వైద్యాధికారులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ఏఎన్ఎం సునీత అంగన్వాడి టీచర్ మణెమ్మ,గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పోలియో రహిత సమాజనికి అందరూ సహకరించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపర్డెంట్ డాక్టర్ సిహెచ్ రమేష్.. సిహెచ్సి గార్ల సూపర్డెంట్. డాక్టర్..శ్రీధర్

**(పగడాల రామారావు. ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 28.**

గార్ల స్థానిక పట్టణ కేంద్రం నెహ్రూ సెంటర్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రమేష్, సిహెచ్సి గార్ల సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ స్థానిక సర్పంచ్ బానోతు హాతిరాం నాయక్. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

**వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకటస్వామి తో కలిసి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి రమేష్ బాబు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు పోలియో బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 0-5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని పిలుపునిచ్చారు. పోలియో రహిత దేశంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని,అందించగలుగుతామన్నారు. తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే ఈ పోలియో చుక్కలు తప్పనిసరిగా, వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ నాయకులు, వైద్య సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు..

## ఐలాపూర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

**కోరుట్ల జూన్ 28 ప్రజాతీర్పు**



కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీడీవో వోదెల రామకృష్ణ, గ్రామ సర్పంచ్ ద్యావనపల్లి రామకృష్ణ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వారు, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ జైపాల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమీరా తబస్సుమ్, హెల్త్ సూపర్వైజర్లు ధనుంజయ్, భూషణ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## ఇల్లు పీకి పందిరి వేస్తున్న కోతులు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు నార్ల మండల ప్రతినిధి) జూన్ 29**

గార్ల... స్థానిక పట్టణ కేంద్రంలో కోతులు ఇల్లు పీకి పందిరి వేస్తున్నాయిబజారుకు వెళ్లి వచ్చేలోపేచిందర వందర చేస్తూ, ఇల్లు పీకి పందిరి వేస్తున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. స్థానిక మేజర్ గ్రామపంచాయతీ పాలక వర్గం కోతులు పట్టామని చెబుతున్న, తిరిగి అదే విధంగా మందగా సంచరిస్తూ, సంచులు పట్టుకొని బజారు గుండా వస్తుండగా మీదికి ఎగబడుతూ, రక్కి గుంజుకుంటూనే ఉన్నాయి. ఈనెల పాఠశాలలు సైతం ప్రారంభమైనవి విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు, బజార్లలో కోతులు ఉన్నాయా లేవా అని చూసుకొని పోవాల్సి వస్తున్నది, నిత్యవసరాలకు గాని, కూరగాయలు గాని, వెళ్లి తీసుకొని వచ్చేటప్పుడు కోతులు భయానక పరిస్థితిని కల్పిస్తున్నాయి, స్థానిక పట్టణ కేంద్రం బంజారా సేవా సమితి ఉన్నత పాఠశాల ప్రక్కన గల పార్కులో కోతి కొమ్మ ఆడుతూ వచ్చి పోయే వారిపై మీద పడి కరుస్తున్నాయి. స్థానిక మేజర్ గ్రామపంచాయతీ పాలక మండలి పరిస్థితి అధిగమించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజకీయ కక్షతో నాపై తప్పుడు ఆరోపణలు - కాంగ్రెస్ నాయకుడు జెన్న రాజు.

- బెల్టు షాపులే ఘర్షణకు అసలు కారణం.
- ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదు.
- బోడుప్పల్ ఘటనపై వివరణ ఇచ్చిన కాంగ్రెస్ నాయకుడు జెన్న రాజు.

**బోడుప్పల్/ జూన్ 28. ( ప్రజాతీర్పు )**



మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవేందర్ నగర్‌లో శనివారం రాత్రి జరిగిన ఘర్షణకు తనకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకుడు జెన్న రాజు స్పష్టం చేశారు. రాజకీయంగా ఎదుగుతున్నాననే దురుద్దేశంతో కొందరు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఆదివారం తన నివాసంలో వివిధ కాలనీల అధ్యక్షులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జన్న రాజు మాట్లాడుతూ, శనివారం జరిగిన ఘటనకు అసలు కారణం స్థానికంగా విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపులేనని అన్నారు. మద్యం సేవించిన ఓ వ్యక్తి సమీపంలో జరుగుతున్న ఫంక్షన్ వద్ద గొడవకు దిగడంతో అక్కడ ఉన్నవారు అతనిపై దాడి చేశారని, అనంతరం ఇంటికి వెళ్లిన ఆ వ్యక్తి తన కుమారుడికి విషయం చెప్పడంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుందని వివరించారు.ఘటన జరిగిన సమయంలో తాను బోడుప్పల్‌లో లేనని, కుటుంబ సభ్యుల మరణంతో స్వగ్రామానికి వెళ్లి రాత్రి 3 గంటల సమయంలో మాత్రమే తిరిగి వచ్చానని తెలిపారు. కాబట్టి ఈ ఘటనతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి అసలు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జెన్న రాజు డిమాండ్ చేశారు. అలాగే దేవేందర్ నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో అక్రమంగా కొనసాగుతున్న బెల్టు షాపులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
- ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 28(ప్రజాతీర్పు ):**



పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి ప్రతి విడతలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

గతంలో పోలియో చుక్కలువేయించినప్పటికీ, ప్రతి విడతలో మళ్లీ చుక్కలు వేయించడం ద్వారా పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లాలో ఒక్క చిన్నారి పోలియో చుక్కలు మిస్ కాకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. పోలియో రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా ప్రతి ఇంటికి అవగాహన కల్పించి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని, ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విజయం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయం

**బీమా రాజు పల్లి సర్పంచ్ శ్రీ లత-గంగచారి కొలగాని**

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూన్ 28**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీమారాజుపల్లి సర్పంచ్ కొలగాని... ,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి సమగ్రమైన రాజ్యాంగాన్ని అందించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, ప్రాథమిక హక్కులు కల్పించారు.ఆయన కృషి విజయం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయం. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో నక్క అశోక్,తెలంగాణా అంబేద్కర్ సంఘం ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు చెవులమాద్ది మల్లేష్, గొల్లపెల్లి వెంకటేష్,బోనగిరి నాగరాజు,చెవులమాద్ది రమేష్,చందు, చంద్రయ్య,శాతల్ల మహేష్,కొండయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# పీజీ కళాశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చేతుల మీదుగా..ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన కార్యక్రమం హాజరైన ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్టాఫ్ బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నూతనంగా మంజూరైన పీజీ కళాశాల భవన నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఉదయం జరిగింది. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంతో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలకు కొత్త భవన నిర్మాణం కోసం అంకురార్పణ జరిగినట్లు అయింది.

**కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే వినోద్**

ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి మాట్లాడుతూ బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల అన్ని రంగాలుగా అభివృద్ధి చెందేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అద్భుతమైన కోర్సులు అందుబాటులో ఉన్నాయని, నియోజకవర్గం లోని విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు అందివస్తున్న అద్భుతమైన విద్యా అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్, కార్యాలయ ఉద్యోగులు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బెల్లంపల్లి స్టడీ సెంటర్ కౌన్సిలర్లు, ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు

- చిన్నారిని ఆశీర్వాదిచిన జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట్, జూన్ 28, ప్రజా తీర్పు ప్రతినిధి:**

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట మండల కార్యదర్శి మారపాక రమేష్ - హారిక ముదిరాజ్ ల కూతురు హన్సిక మొదటి పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొని చిన్నారి హన్సిక ను నిండు నూరేండ్లు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వాదిచారు. ఈ కార్యక్రమంలో చిన్నారి హన్సిక తాత - నానమ్మ మారపాక యాకయ్య - ప్రమీల, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, నర్సంపేట పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, డ్యాగల రామ్ చరణ్ సాయి, చెన్నారావుపేట మండల నాయకులు చామంతుల రమేష్, చెన్నూరి రంజిత్, చెన్నూరి స్వామి, చెన్నూరి రాజు, బోనగిరి స్వామి, ఖానాపూరం మండల నాయకుడు నూనె రాంబాబు లు పాల్గొన్నారు.

# సంక్షేమం-అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- రూ.30.32 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం -- 440 డబుల్ బెడ్‌రూమ్ గృహాల ప్రారంభం
- అర్హులందరికీ సొంతింటి కల సాకారం చేస్తాం
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 28(ప్రజాతీర్పు ):**




రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే ద్వి-సూత్రాన్ని అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం భైంసా పట్టణంలో పర్యటించిన మంత్రి రూ.30.32 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్మించిన 440 డబుల్ బెడ్‌రూమ్ గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇంటి తాళాలు, గృహ పట్టాలను పంపిణీ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

అనంతరం అమృత్ పథకం కింద రూ.28.18 కోట్లతో చేపట్టనున్న భైంసా పట్టణ తాగునీటి సరఫరా వ్యవస్థ ఆధునికీకరణ, కొత్త పైప్‌లైన్ల నిర్మాణం తదితర పనులకు భూమిపూజ నిర్వహించారు. అలాగే రూ.2.14 కోట్లతో చేపట్టనున్న మహదేవ్‌పూర్ చెరువు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే భైంసా పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు భూగర్భ జలాల మట్టాలు పెరిగి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యక్రమ ప్రాంగణంలో మంత్రి మొక్కలు నాటి, నీరు పోశారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గృహ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మంత్రి మాట్లాడారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భైంసా అభివృద్ధికి నిధుల కొరత లేదని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. పాల్సికర్ రంగారావు ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అవినీతికి తావులేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు, కొత్త రేషన్ కార్డుల జారీ, త్వరలో కొత్త సామాజిక భద్రత పింఛన్ల మంజూరు వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ, భైంసా పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత పట్టణ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి భైంసాను అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంత్రి గృహ పట్టాలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, రాథోడ్ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ దత్తాత్రి, వైస్ చైర్‌పర్సన్ కుతిజ సిద్ధిక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రిడిటేషన్ కమిటీల్లో ఇతర వర్గాల ఆధిపత్యం చెల్లదు

**దళిత, గిరిజన జర్నలిస్టులకు న్యాయం చేయాలి: ఆరెల్లి మల్లేష్**

**జూన్ 29న ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి**

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 28:**

రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ దళిత, గిరిజన విలేకరులను పక్కన పెట్టే ప్రయత్నాలను సహించబోమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్ హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత, గిరిజన జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని మండలాల ప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం నుంచి నేటి వరకు దళిత, గిరిజన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ విలేకరులను కుల వివక్షతో పక్కన పెడుతున్నారని విమర్శించారు. ఈ వివక్షను అడ్డుకోవడానికి సామాజిక శక్తులు ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో దళిత, గిరిజన జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న దళిత, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం విద్యా రాయితీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దళిత జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని, కమిషనర్ కార్యాలయం ముట్టడి ద్వారా తమ ఐక్యతను, సత్తాను ప్రభుత్వానికి చాటుతామని ఆరెల్లి మల్లేష్ స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్, ఈదునూరి జైపాల్, అవునూరి సంపత్, మాచర్ల వంచి కృష్ణ, రేవెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యమా..?

- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై ఆరోపణల వెనుక కుట్ర ఉందంటున్న ప్రజలు
- ఎమ్మెల్యే విజయ రమణారావు స్పందించాలని విజ్ఞప్తి

**(దుర్గం నగేష్, ప్రజాతీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) జూన్ 28:**

పెద్దపల్లి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన వైద్య సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ నాయకత్వంలో దవాఖాన అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు, సేవా పథకాలు సాధించిందని వారు గుర్తుచేస్తున్నారు. గతంలో రోజుకు 100 నుంచి 200 వరకు మాత్రమే ఉన్న ఓపీ సేవలు ప్రస్తుతం వెయ్యి నుంచి 1,200 మందికి చేరుకోవడం వెనుక డాక్టర్ శ్రీధర్ కృషి ఉందని స్థానికులు అంటున్నారు. పేద ప్రజలకు ఉచితంగా క్లిష్టమైన వైద్య సేవలు అందించడం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు సవాల్ విసిరారని వారు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి సమయంలో సూపరింటెండెంట్‌పై కొందరు చేస్తున్న ఆరోపణల వెనుక వ్యక్తిగత, వాణిజ్య ప్రయోజనాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతుండటంతో ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రభావం పడిందని, ఈ నేపథ్యంలో కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది రాజకీయ అనుబంధాలతో పనిచేస్తున్న వ్యక్తులు, మీడియా వర్గాలు వాస్తవాలను వక్రీకరించి నిజాయితీగా పనిచేస్తున్న అధికారిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజలకు అందుతున్న మెరుగైన వైద్య సేవలకు ఆటంకం కలిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ శ్రీధర్ సేవల వల్ల జిల్లాతో పాటు పొరుగు జిల్లాల ప్రజలు కూడా ప్రయోజనం పొందుతున్నారని, ఆయనను బదిలీ చేయడం లేదా తొలగించడం వల్ల పేద ప్రజలకు తీవ్ర ఆర్థిక భారం పడే అవకాశముందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ స్పందించి వాస్తవాలను వెలికితీసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జంతు జనన నియంత్రణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28**



జంతు జనన నియంత్రణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆండాళమ్మ కాలనీలో గల జంతు జనన నియంత్రణ కేంద్రం, డంపింగ్ యార్డును సహాయ మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వీధి కుక్కల జనన నియంత్రణ శస్త్రచికిత్సలు, జంతువుల సంరక్షణ, పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జనన నియంత్రణ కేంద్రంలో నాణ్యమైన సేవలు అందిస్తూ జంతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. డంపింగ్ యార్డును సందర్శించి ఘన వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత చర్యలను పరిశీలించి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని, పరిసరాలలో కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలం సోమగూడెం, లంబాడితండా-కె గ్రామపంచాయతీలలో తహసీల్దార్ సునీల్, ఎంపీఓ సఫ్దర్, సంబంధిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి అభివృద్ధి పనులను పరిశీలించారు. 0-5 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా విస్తృత అవగాహన కల్పించాలని, ఏ చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనం, గ్రామపంచాయతీ నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, నర్సరీలో మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పల్లె ప్రకృతి వనాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. సోమగూడెం గ్రామపంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో నిబంధనలకు అనుగుణంగా ధృవీకరిస్తూ పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. నెన్నెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిశీలించి సిబ్బంది, వైద్య సేవలు పొందుతున్న రోగుల వివరాలు వైద్యాధికారి లక్ష్మణ్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. వివో భవనాలు, గ్రామపంచాయతీ భవనాల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భీమారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ లతో కలిసి సందర్శించి పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. గ్రామపంచాయతీలో వనమహోత్సవ నిర్వహణకు మొక్కలను సిద్ధం చేయాలని, పంచాయతీలోని ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం ప్రతిపాదనలు, భువన్ క్యాప్చర్ పరిశీలించారు. భీమారం గ్రామ పంచాయతీలోని బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 24లోగా ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 28(ప్రజాతీర్పు ):**



జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి అర్హత గల ఓటరు జూలై 24లోగా తమ వివరాలను నమోదు చేసి ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని 29వ వార్డులో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కాలంలో ఓటర్ల వివరాల సేకరణ, సవరణ, అనుసంధాన ప్రక్రియను విస్తృతంగా చేపడుతున్నట్లు చెప్పారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి రెండు ప్రతుల ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు. ప్రజలు ఫారాలను పూర్తిగా పూరించి, 2002 ఓటర్ల జాబితాలో తమ పేరు లేదా తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మ, నానమ్మ తదితర కుటుంబ సభ్యుల వివరాలు ఉన్నాయో లేదో పరిశీలించి, సంబంధిత సమాచారాన్ని ఫారంలో నమోదు చేయాలని సూచించారు. అనంతరం సంతకం చేసి, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతచేసి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని తెలిపారు. ఒక ప్రతిని బీఎల్ఓ వద్ద ఉంచుకుని, మరో ప్రతిని ఓటర్లు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఓటర్లు తమ వివరాలను బీఎల్ఓలను సంప్రదించడం ద్వారా లేదా జశీవతీం.వఎఱ.స్త్రశీఱ.ఱఅ వెబ్‌సైట్‌లో "హామ్మతీఎష్ట్ర ఎఎ జుశ్రీవఱశీతీఝశ్రీ" ఎంపిక ద్వారా సులభంగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన ప్రతి ఓటరి ఓటు భద్రంగా ఉంటుందని, ఫారాలు సమర్పించని వారి వివరాలు మాత్రమే తదుపరి పరిశీలనకు లోబడే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొంటూ, జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు జూలై 24లోగా తమ వివరాలను నమోదు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్ఓ సమక్షంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్వయంగా తన ఓటు వివరాలను పరిశీలించారు. రీప్రింటెడ్ ఎన్యూమరేషన్ ఫారంలో 2002 ఓటర్ల జాబితా ప్రకారం ఉన్న వివరాలను నమోదు చేసి, పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతచేసి బీఎల్ఓకు అందజేశారు. ఈ సందర్భంగా జూలై 24 వరకు కొనసాగనున్న ప్రత్యేక ఎన్యూమరేషన్ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని ఫారాలను సమర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసీల్దార్ రాజు, వార్డు సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు, కాలనీ వాసులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై మూకదాడి ప్రజాస్వామ్యంపై దాడే..!

### దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.

**మేడిపల్లి, జూన్ 28. ( ప్రజాతీర్పు )**

నిజాన్ని వెలికితీసి ప్రజలకు అందిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం అంటే ప్రజాస్వామ్య విలువలపై నేరుగా దాడి చేసినట్టేనని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బోడుప్పల్ సర్కిల్ అంబేద్కర్ నగర్‌లో జరిగిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండిస్తూ, ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు, మీడియా స్వేచ్ఛను అణచివేయాలనే కుట్ర అని మండిపడ్డారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జర్నలిస్టు విష్ణుపై జరిగిన మూకుమ్మడి దాడి, అతని ఇంటిపై రాళ్లు రువ్వడం, కుటుంబ సభ్యులను బెదిరించడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు అత్యంత దారుణమైనవి, అమానుషమైనవి అని పేర్కొన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘటనను చిత్రీకరిస్తున్న ఒక జర్నలిస్టును లక్ష్యంగా చేసుకుని ఇలా దాడి చేయడం చట్టపరంగా కూడా తీవ్రమైన నేరమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ జలంధర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్న పరిస్థితి ఆందోళనకరమని అన్నారు. ప్రజలకు నిజాలు తెలియకుండా చేయాలనే ఉద్దేశంతో కొందరు ఉద్దేశపూర్వకంగా మీడియాను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్టులు ఎటువంటి ఒత్తిళ్లకైనా, బెదిరింపులకైనా తలొగ్గరని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ బాధ్యతను నిర్వర్తిస్తూనే ఉంటారని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టులను భయపెట్టే ప్రయత్నాలు ఏ మాత్రం సహించబోమని గట్టిగా హెచ్చరించారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి, దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతపై పూర్తి హామీ ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్యూరి ఎల్లయ్య, వి. సూర్యనారాయణ రెడ్డి, అధ్యక్షుడు శ్రీదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, రాము యాదవ్, నాగరాజు, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, భాస్కర్, మత్స్యగిరి, భగీరథ్ రెడ్డి, కమలాకర్, కుమారస్వామి, ప్రవీణ్, వెంకట్, ఉపేందర్, సిద్ధు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన సిసి రోడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట జూన్ 28 ప్రజా తీర్పు**



నెక్కొండ మండల కేంద్రంలో అంగన్ వాడి భవనానికి 12 లక్షలతో శంకుస్థాపన 6 లక్షల 50 వేలుతో సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేసిన మన అందరి అభిమాన నాయకులు నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి భద్రతను తొలగించడం కుట్రలో భాగమే

### బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్

**నర్సంపేట జూన్ 28 ( ప్రజాతీర్పు )**



తెలంగాణ రాష్ట్రంలో ఐపీఎస్ ( వి ఆర్ ఎస్) డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి సెక్యూరిటీ భద్రతను తొలగించడం కుట్రలో భాగమేనని భావించవలసి వస్తుంది ఎందుకంటే పార్టీ ఏదైనా కానీ దేశానికి సేవలు అందించిన ఒక పోలీస్ అధికారి ప్రజలకు ప్రజా సమస్యల పైన గొంతెత్తి మాట్లాడుతూ ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గొంతు నొక్కేయడానికి ప్రభుత్వం ఏం చేసినా ప్రశ్నించకూడదు అని ఈరోజు భద్రతను తొలగించారు ప్రజలకు సేవ చేసే క్రమంలో అనేక అసంఘిక శక్తులను ఎదురుడి పోరాడిన వ్యక్తి అందుకు ఆయనకు ప్రాణహాని త్రేట్టు ఉంది అని గమనించే సెక్యూరిటీ ఇవ్వడం జరిగింది. ఈరోజు ఏ అసాంఘిక శక్తులైన కానీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని ఏమైనా చేసుకోవచ్చు అని చెప్పకనే చెబుతూ భద్రతను తొలగించినట్టుగానే భావించవలసి వస్తుంది. ఎందుకంటే ఒక దళితుడు కాబట్టి . అదే ఈ స్థానంలో అగ్రకుల మాజీ అధికారి ఉండేది ఉంటే మీరు ఇలా చేయగలరా ఇందులో కూడా మీ వివక్షత కనబడుతుంది మీకు ఒక లెక్క బలహీన వర్గాలకు ఒక లెక్క తిరిగి ఏం మాట్లాడలేరు దళితులంటే ఆర్థికంగా వెనుకబాటు తనం వల్ల ఏం చేసినా పడుంటరు అనే కారణం చేత గతం నుండి ఈ అగ్రకుల పాలకులు చేస్తున్న కుట్రలో భాగమే ఈరోజు రేవంత్ రెడ్డి చేస్తున్నాడు ఇలా చేస్తే ఊరుకునే పరిస్థితి లేదు ఇకపై మీ ఆటలు సాగనివ్వం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి యధావిధిగా భద్రతను కొనసాగించాల్సిందిగా బహుజన్ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తున్నాం. జై భీమ్ జై తెలంగాణ జై భారత్.

# పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు

### చిన్నారిని ఆశీర్వాదిచిన జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట జూన్ 28 ( ప్రజాతీర్పు )**



వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట మండల కార్యదర్శి మారపాక రమేష్ – హారిక ముదిరాజ్ ల కూతురు హన్సిక మొదటి పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొని చిన్నారి హన్సిక ను నిండు నూరేండ్లు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వాదిచారు. ఈ కార్యక్రమంలో చిన్నారి హన్సిక తాత – నానమ్మ మారపాక యాకయ్య – ప్రమీల, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, నర్సంపేట పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, డ్యాగల రామ్ చరణ్ సాయి, చెన్నారావుపేట మండల నాయకులు చామంతుల రమేష్, చెన్నూరి రంజిత్, చెన్నూరి స్వామి, చెన్నూరి రాజు, బోనగిరి స్వామి, ఖానాపూరం మండల నాయకుడు నూనె రాంబాబు లు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా కార్యాలయం ప్రారంభం

### ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 28**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నిర్మల్ జిల్లా కార్యాలయాన్ని పార్లమెంట్ సభ్యులు గోడెం నాగేష్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు జిల్లా కార్యాలయం ఒక వేదికగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు పార్టీ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. బీజేపీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలియోరహిత సమాజం మనందరి లక్ష్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట జూన్ 28 ప్రజాతీర్పు**

నర్సంపేట పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ప్రారంభించారు.. నర్సంపేట జడ్పీఎస్ఎస్ బాలుర హైస్కూల్లో చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ 0–5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని అన్నారు, భవిష్యత్తులో చిన్నారులు పోలియో వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలని చిన్నారుల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని తల్లిదండ్రులకు సూచించారు, ఆరోగ్యవంతమైన సమాజం, పోలియో రహిత దేశానిర్మానానికి ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీ వాణి, ఆశ వర్కర్ కోమల, తదితరులు పాల్గొన్నారు..



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట జూన్ 28 ప్రజా తీర్పు**

నెక్కొండ మండలం వెంకట్ నాయక్ తండ గ్రామపంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో నిర్మాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చిన్నారుల ఆరోగ్య భద్రత కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## మంచిర్యాల : మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఆధ్వర్యంలో పోలియో దినం కార్యక్రమం:

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూన్ 28**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఒ మిషన్ డైరెక్టర్ ఎన్. ఎచ్. ఎమ్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో దినం(ప్రతిసారి రెండు చుక్కలు పోలియో పై నిరంతరంగా విజయం) కార్యక్రమాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32 వ, డివిజన్ ఆదిత్య స్కూల్ నందు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 5 సంవత్సరాల వయస్సు వరకు గల పిల్లలకు పోలియో చుక్కలు వేసి ,పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం పట్ల గల అవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గారితో పాటు స్థానిక ఏ ఎన్ ఎం కవిత,32వ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపతి తిరుపతి స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆశా కార్యకర్తలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పీవీ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి..

**హుస్నాబాద్ జూన్ 28 ప్రజా తీర్పు**



హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత భారత మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, భారత ప్రధానిగా పీవీ నరసింహారావు దేశానికి అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ముఖ్యంగా దేశ ఆర్థిక సంస్కరణలకు ఆయన చేసిన కృషి చారిత్రాత్మకమని పేర్కొన్నారు. బహుభాషా కోవిదుడైన పీవీ గొప్ప సాహితీవేత్త అని, ఆయన రచించిన కవితా అనువాదాలు తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించాయని గుర్తు చేశారు.పీవీ హుస్నాబాద్ ప్రాంతంలోని భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన మహానీయుడని పేర్కొన్నారు.వారి స్వగ్రామం వంగరలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం తరఫున పి.వి. విజ్ఞాన వేదిక ఏర్పాటు చేస్తున్న విషయాన్ని వివరించారు. హుస్నాబాద్ ప్రాంతానికి పీవీ తో ఉన్న చారిత్రక అనుబంధాన్ని నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ రవీందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వి. వెంకటరమణ, మండల అధ్యక్షుడు వెన్న రాజు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డప్పులు పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్

**నర్సంపేట జూన్ 28 ప్రజా తీర్పు**

ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో నేడు అమీనబాద్ గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి డప్పులను పంపిణీ చేశారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి కి స్థానిక కాంగ్రెస్ నాయకులకు డప్పు కళాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సర్పంచ్ దారా రంజిత్ ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ యాదవ్ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, వార్డు సభ్యులు దయ్యాల రాజు,ఊరుగొండ సునీత వెంకన్న, మురహరి శంకర్ మాజీ సర్పంచులు సిద్ధన మల్లేశం,బండి బాలరాజు ఊరుగొండ కుమారస్వామి, సంపత్,బండి దిలీప్,కార్తీక్, గుండబోయిన రమేష్, బండి మల్లయ్య,మురారి రవి, కడుదురి రఘు,పోతురాజు కొమురయ్య,దయ్యాల రవీందర్, పెండ్లి మోహన్ రెడ్డి మంద శ్రావణ్ సింగరమైన రాజు మేకల కుమారస్వామి, మరాఠీ శ్రీనివాస్, అమ్మ స్వామి, బేతి విష్ణు , సింగరమైన చేరాలు ఊరుగొండ రమేష్ పాల్గొన్నారు.




## బోయిన్‌పల్లి పోలీసులు చాకచక్యంగా చోరీ కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి చోరీ సొత్తు స్వాధీనం

**(చింతల పెల్లి వేణు రెడ్డి ప్రజా తీర్పురాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం) జూన్ 28**

బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఈ నెల 25వ తేదీన జరిగిన ఇంటి చోరీ కేసును బోయిన్‌పల్లి పోలీసులు చాకచక్యంగా ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఫిర్యాదుదారుడు కోరెపు పెద్దులు తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలో జరుగుతున్న వివాహ వేడుకకు వెళ్లిన సమయంలో, ఇంటి తలుపు గడియను తొలగించి లోనికి ప్రవేశించిన నిందితుడు సుమారు 3 గ్రాముల బంగారు పుస్తెలు, రూ.10,000 నగదు మరియు ఒక రెడ్‌మీ మొబైల్ ఫోన్ను అపహరించాడు. చోరీకి గురైన ఆస్తి మొత్తం విలువ సుమారు రూ.35,000. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారం ఆధారంగా నిందితుడు కొత్తూరి మధు (21), సార్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ను అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి చోరీకి గురైన 3 గ్రాముల బంగారు పుస్తెలు మరియు రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన నగదును ఇప్పటికే ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడిపై గతంలో మొత్తం 6 చోరీ కేసులు నమోదై ఉండగా, ఒకసారి పీడీ (గూణ) చట్టం కింద కూడా నిర్బంధించబడినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం నిందితుడిని గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ కేసును ఛేదించడంలో విశేష కృషి చేసిన బోయిన్‌పల్లి ఎస్ఐ శ్రీ ఎన్. రమాకాంత్, ఫింగర్ ప్రింట్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుళ్లు జగదీష్, భూమయ్య, పోలీస్ కానిస్టేబుళ్లు అచ్యుత్, లక్ష్మీనారాయణలను వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.




## మంథని భూ కుంభకోణంలో ఆర్డీఓ.. ఎమ్మార్వోలను వెంటనే సస్పెండ్ చేయాలి

**మంథని, జూన్-28 (ప్రజాతీర్పు)**

మంథని భూ కుంభకోణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ), మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో)లను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అలాగే రెవెన్యూ డీటీ పాత్రపై కూడా జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జీపీఓ, ఆర్ఐలను మాత్రమే సస్పెండ్ చేయడం విచారకరమని, ఖానాపూర్ భూ వివాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంథని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ మాట్లాడారు. ఒకవైపు ప్రభుత్వం “భూభారతి” రైతులకు వరమని ప్రచారం చేస్తుంటే, మరోవైపు మంథనిలో రెవెన్యూ అధికారులు కరెన్సీకి దాసోహమై పేదల భూములను అక్రమ పట్టాలుగా మార్చుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని విమర్శించారు. మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామంలో విరాసత్ అక్రమ పట్టా వ్యవహారం రోజురోజుకు ముదురుతోందని వారు పేర్కొన్నారు. మంథని రెవెన్యూ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారుల అండదండలతో ఈ వ్యవహారం చోటుచేసుకుందని ఆరోపించారు. బన్న చెరువు శివారు సర్వే నంబర్లు 183/ఊ/1 మరియు 183/ఊ/2కు సంబంధించిన వ్యవసాయ భూమి పట్టా వ్యవహారం రెవెన్యూ శాఖలో తీవ్ర కలకలం రేపిందన్నారు. రెవెన్యూ అధికారుల సహకారంతో బ్రతికున్న వ్యక్తిని రికార్డుల్లో మృతుడిగా చూపించి, తప్పుడు ధ్రువపత్రాల ఆధారంగా మరో వ్యక్తికి భూమిని పట్టా చేశారని ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న పేద రైతులకు ప్రభుత్వం ఆదేశాలు లేవని చెబుతున్న ఎమ్మార్వో, ఆర్డీఓలు బ్రతికున్న వ్యక్తిని మృతుడిగా ధ్రువీకరించి ఇతరులకు ఎలా పట్టాలు జారీ చేశారని ప్రశ్నించారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ, మరణ ధ్రువీకరణ పత్రాలు వంటి విషయాల్లో స్వయంగా విచారణ చేస్తామని చెప్పే ఎమ్మార్వో, ఇంత పెద్ద అక్రమ పట్టా వ్యవహారం జరుగుతున్నప్పుడు ఎలా చూస్తూ ఊరుకున్నారని నిలదీశారు. ఖానాపూర్ భూ వివాదం మంథని అంతటా చర్చనీయాంశంగా మారిన సమయంలో ఎమ్మార్వో తన కార్యాలయంలో అందుబాటులో లేకుండా ఆర్డీఓ కార్యాలయంలోనే ఉన్నారని, ఇంకా ఎన్ని అక్రమ పట్టాలు జరిగాయో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు కేవలం ఇద్దరు కింది స్థాయి రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయడానికే పరిమితం కాకుండా, ఖానాపూర్ భూ వివాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పేదల భూములపై కన్నేసి బ్రతికున్న వారినే మృతులుగా చూపించే స్థాయికి పరిస్థితులు దిగజారడం ఆందోళనకరమని పేర్కొన్నారు. గత రెండేళ్లలో మంథని రెవెన్యూ పరిధిలో జరిగిన భూ మ్యూటేషన్లు, పట్టా మార్పులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని, ఖానాపూర్ భూ కుంభకోణంలో పాత్ర వహించిన ఆర్డీఓ, ఎమ్మార్వోలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ వ్యవహారాన్ని రెవెన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి తో పాటు తెలంగాణ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏల్పుల సురేష్, నాయకుడు బాబు రవి పాల్గొన్నారు.

# హోరాహోరీగా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు








- అధ్యక్షుడిగా లెంకలపల్లి శరత్ కుమార్ విజయం.
- 142 ఓట్ల మెజారిటీతో ఘన విజయం
- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్, ఓట్ల లెక్కింపు

**జమ్మికుంట, జూన్ 28 ప్రజాతీర్పు**

జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం త్రివార్షిక ఎన్నికలు అత్యంత హోరాహోరీగా ముగిశాయి. ఈ ఉత్కంఠభరిత పోరులో లెంకలపల్లి శరత్ కుమార్ తన ప్రత్యర్థిపై 142 ఓట్ల స్పష్టమైన ఆధిక్యంతో ఘన విజయం సాధించారు.

స్థానిక గీతా మందిరంలో ఆదివారం ఉదయం 9:00 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నిరంతరాయంగా సాగింది. పట్టణంలోని ప్రతిష్ఠాత్మక సంఘం కావడంతో ఇరు వర్గాల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు చివరి నిమిషం వరకు తీవ్రంగా శ్రమించారు. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రానికి చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**792 ఓట్లు పోల్..**

సంఘంలో మొత్తం 1,800 మంది ఓటర్లు ఉండగా, మధ్యాహ్నం సమయం ముగిసేసరికి 792 ఓట్లు (మొత్తం ఓట్లలో సుమారు 44 శాతం) పోలైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు వెల్లడించారు. ఓటింగ్ శాతం ఆశించిన స్థాయిలో నమోదు కాకపోవడంతో అభ్యర్థుల్లో చివరి వరకు తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**పకడ్బందీగా ఓట్ల లెక్కింపు – ఫలితాల ప్రకటన**

పోలింగ్ ముగిసిన అనంతరం ఎలక్షన్ కన్వీనర్ బాదం రమేష్ కో కన్వీనర్ రాఘవేందర్ ,ఆఫీసర్ ఆకినపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. బ్యాలెట్ బాక్సులను తెరిచి సిబ్బంది సమక్షంలో నిష్పాక్షికంగా ఓట్లను లెక్కించారు. ఇందులో లెంకలపల్లి శరత్ కుమార్ 142 ఓట్ల తేడాతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మద్దతుదారులు, ఆర్యవైశ్య ప్రముఖులు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ తదితరులు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. సంఘం బలోపేతానికి, ఆర్యవైశ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా విజేత శరత్ కుమార్ పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల కమిటీ ప్రతినిధులు గట్టి నిఘా నడుమ పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ప్రశాంతంగా ముగించారు. ఈ ఎన్నికల విధుల్లో ఎలక్షన్ సిబ్బంది బాదం సురేష్ బాబు, ఆకినపల్లి శ్రీధర్, ఆకినపల్లి శ్రీనివాస్, అయిత సుధాకర్, ఆకినపల్లి కాశీ విశ్వనాథం, రావికంటి పవన్, మొరిశెట్టి సుజాత, అనంతుల రాజు, అనంతుల వరలక్ష్మి, బీరవెల్లి వేణుమాధవ్, పద్మ, అర్చన తదితరులు పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు.





## తమ్ముడిని నరికి చంపిన అన్న

- భూ వివాదాలే కారణం
- చంద్రవెల్లి గ్రామంలో ఘటన

**వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్ జూన్ 28**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్ర పల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది భూవివాదం అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టింది సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి చంద్రపల్లి గ్రామానికి చెందిన చందన వేణి రాజేష్ మరియు చందు అన్నదమ్ములు భూమి విషయంలో కొంతకాలంగా గొడవలు పడుతున్నారు ఇద్దరి మధ్య భూతగాధ తీవ్ర రూపం దాల్చింది, భూమి విషయమై మరోసారి అన్నదమ్ముల మధ్య వాద్యవాదం జరిగింది అది కాస్త తారస్థాయికి పోవడంతో మాట మాట పెరిగి కోపద్రుకుడైన చంద్, తమ్ముడు రాజేష్ 36 పై గొడ్డలితో దాడి చేసి హతమార్చాడు మృతుడికి భార్య రవళి ఇద్దరు పిల్లలు ఉన్నారు ఈ సంఘటన గ్రామంలో భయాందోళనాలు నెలకొన్నాయి భూమి కోసం గొడవ ఇద్దరి అన్నదమ్ముల మధ్య రక్త బంధాన్ని రక్తసిక్తం చేసింది ఘటన స్థలాన్ని సందర్శించిన బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, రూరల్ సీఐ హనుక్, ఈ మేరకు తాళ్ల గురజాల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు కాలుజారి ఓర్రెలో పడి వ్యక్తి మృతి

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ) జూన్ 28**

- జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల గ్రామ శివారులో ప్రమాదవశాత్తు కాలుజారి ఓర్రెలో పడి వ్యక్తి మృతి



సోమవారం రోజున యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన దూడ నరసయ్య అలియాస్ బుల్లయ్య,55, అనే వ్యక్తి బ్యాండ్ వాయించేందుకు వేణుగుమట్ల గ్రామానికి వెళ్లాడు. పని ముగించుకుని అదే రోజు సాయంత్రం సుమారు 7.00 గంటల సమయంలో తన స్వగ్రామమైన యశ్వంతరావుపేటకు తిరిగి వస్తుండగా, వెనుగుమట్ల గ్రామ శివారులోని ఓర్రె వద్ద ప్రమాదవశాత్తు కాలుజారి ఓర్రెలో పడిపోవడంతో మృతి చెందినాడు. ఈ ఘటనపై మృతుని భార్య దూడ ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గొల్లపెల్లి ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.



## నూతన తహసిల్దార్ కార్యాలయానికి నిధులు మంజూరు

### ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట జూన్ 28 ప్రజాతీర్పు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఇల్లంతకుంట మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇల్లంతకుంట మండలం 2016లో ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ సొంత భవనం లేదని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు సంబంధించిన కళ్యాణమండపం ఎమ్మార్వో ఆఫీస్ గా కొనసాగించడం జరుగుతుంది.పోలీస్ స్టేషన్ తిరుమల తిరుపతి దేవస్థానం గెస్ట్ హౌస్ లో కొనసాగించడం జరుగుతుందని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో అన్నారు.ఊకదంపుడు ముచ్చట్లు చెప్పే కౌశిక్ రెడ్డి మాటలు తప్ప చేతల్లో కనబడదు అన్నారు.హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు చొరవ తీసుకొని నూతన తాసిల్దార్ భవనానికి నిధులు మంజూరు చేసినందుకుగాను దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఇల్లంతకుంట మండల 18 గ్రామాల ప్రజల పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పది ఆర్టీవో ఆఫీస్ లు 107 నూతన తాసిల్దార్ భవనాలు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ,జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, గోలి కిరణ్,కాంగ్రెస్ నాయకులు మారపల్లి సాగర్ పాల్గొన్నారు.

## మూడోసారి ఎన్నిక పాల కేంద్రం అధ్యక్షుడిగా పిట్టల తిరుపతి, సుందరగిరి

**చిగురుమామిడి జూన్ 28 ప్రజా తీర్పు**



చిగురుమామిడి:మండలంలోని కరీంనగర్ డెయిరీ సుందరగిరి అధ్యక్షుడిగా మరోసారి పిట్టల తిరుపతి ఎన్నికయ్యారు.పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆవరణలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను చర్చించిన తరువాత అధ్యక్షులుగా మూడవసారి పిట్టల తిరుపతిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షుడితోపాటు ఇద్దరు నూతన డైరెక్టర్లుగా పత్తేం రమేష్,మెడబోయిన తిరుపతిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మేనేజర్ చింతపూల నాగయ్య,సూపర్ వైజర్లు అప్పాల మల్లయ్య,సీత రవి,డైరెక్టర్లు ఎలగందుల శారద,గందే రమేష్,గందే శ్రీనివాస్, గండికోట చిన్నశ్రీనివాస్, బట్టు మల్లయ్య, శ్రీమూర్తి శ్రీనివాస్,పెసరి శ్రీనివాస్,పాలకేంద్రం కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్, వెంకటేష్, గంగరాజు,రాజకుమార్,పాడి రైతులు పాల్గొన్నారు.

# బాలసదనములో పిల్లలకు పూర్తి సౌకర్యాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్ జూన్ 28**



బాలసదనములో పిల్లలకు అవసరమైన వసతి, భోజనం, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాలసదనం భవనాన్ని మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకంలో 1 కోటి 34 లక్షల 93 వేల రూపాయల వ్యయంతో బాలసదనం భవన నిర్మాణం చేపట్టి అతి తక్కువ సమయంలో పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. బాలసదనం లో 60 మంది పిల్లలకు అవసరమైన సౌకర్యాలు, ఫర్నిచర్, వసతి గదులు, మూత్రశాలలు ఇతరత్రా కల్పించడం జరిగిందని, వాచ్ మెన్, వంట మనిషి ఇతర సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. బాలసదనములో వసతి పొందుతూ అర్హత గల బాలికలను కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు పంపించి విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. బాల్యవివాహాల బాధితులు, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, అనాథలు, నిరాశ్రయులు, సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు సురక్షిత ఆశ్రయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సంరక్షణ, విద్య, వైద్య సేవలు, కౌన్సిలింగ్, పునరావాస సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ అనాథలు, నిరుపేద పిల్లల సౌకర్యం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో బాలసదనం ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లలకు ఎల్లప్పుడూ అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ వారి పోషణ చూడడం జరుగుతుందని తెలిపారు. బాలికలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, బాలసదనం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం అందరి సమిష్టి కృషితోనే సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ సమితి అధికారులు, బాలసదనం నిర్వాహకులు, సంబంధిత అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

